సిద్ధులగుట్టలో గంగపూజ చేస్తున్న అర్చకులు, ఈవో వంశీ, ఎంపీటీసీ శైలజారమేశ్

సిద్ధుల గుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- స్వామి వారికి ఘనంగా గంగ పూజ, రుత్వీక సన్మానం
- భారీగా తరలివచ్చిన భక్త జనం

బచ్చన్నపేట, మార్చి 6 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు భారీగా భక్తులు తరలివచ్చారు. ఈవో చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, ఎంపీటీసీ నీల శైలజ, నాయకులు నీల రమేష్, గంగం బుచ్చిరెడ్డి, మల్లం శ్రీను, పాకాల చిరంజీవితో పాటు దాత మల్లారెడ్డి, అర్చకులు సదాశివుడు, మహాశివుడు పాల్గొన్నారు. మొదట గంగ పూజ నిర్వహించిన అనంతరం రుత్విక సన్మానం, ఆవాహన దేవతా పూజ, పంచామృత శత రుద్రాభిషేకం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రధాన పూజారి ఓం నమఃశివాయ ఈవో వంశీతో కలిసి తన ఇంటి నుంచి డప్పుచప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ వచ్చారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆవరణలో పంచామృత శతరుద్రాభిషేకం నిర్వహించారు. కోర్కెలు తీర్చే సిద్ధేశ్వరుడిగా పేరున్న స్వామివారి ఆలయంలో యేటా ఉత్సవాలు, శివకల్యాణం, అగ్నిగుండాలు జరగడం విశేషం. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొనగా ఎస్సై కంకల సతీశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

సమాజ చైతన్యంలో కళాకారుల కృషి అమోఘం

ఎంపీపీ జయశ్రీఉపేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపీపీ చిట్ల జయశ్రీ

లింగాలఘనపురం, మార్చి 6 : సమాజ చైతన్యంలో కళాకారుల కృషి అమోఘమైందని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, సిద్దిపేటకు చెందిన పరల్స్ ఆర్ట్ క్రియేషన్ సంయుక్తంగా జీడికల్‌లో చేపట్టిన బోనాల కోలాట శిక్షణ శిబిరాలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒగ్గు కళకు పుట్టినిల్లయిన మాణిక్యపురంలో ఆ కళకు కొత్త ఒరవడిని తెస్తూ, బోనాల కోలాటంలో కళాకారులకు శిక్షణనివ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత ఒగ్గు రవి, కడకంచి పాపయ్య, కొండబోయిన రాములు, ఒగ్గు ధర్మయ్య, మధు, గడ్డం శ్రీనివాస్, గడ్డం పరశురాములు, మనోహర్, ముత్తిలింగం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

లింగాలఘనపురం, మార్చి 6 : మండల కేంద్రంలోని వీరన్న గుట్టలో ఏర్పాటు చేయనున్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవ విగ్రహాలను బుధవారం ఊరేగించారు. విగ్రహ దాత, రిటైర్డ్ ప్రొఫెసర్ కేమిడి ఐలయ్య నివాసంలో విగ్రహాలకు మొదట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టగా మహిళలు, భక్తులు ఎదురు వెళ్లి కొబ్బరికాయలు, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహాలను ఆలయంలో భద్రపరిచారు. కార్యక్రమం లో కేమిడి కవితావెంకటేష్, మల్ల శ్రీశైలం, బింగి స్వామి, కొడితాల శేఖర్‌కుమార్, నీలం నర్సయ్య, యాకూబ్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు 192 మంది గైర్హాజర్

జనగామ చౌరస్తా, మార్చి 6 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 7వ రోజు ఫస్టియర్ విద్యార్థులకు గణితం–1బీ, జువాలజీ, హిస్టరీ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ విభాగంలో 2,913మంది విద్యార్థులకు 2,856మంది పరీక్ష రాశారు. మరో 57మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,352మందికి 1,217 మంది పరీక్షకు హాజరుకాగా, 135మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 192మంది గైర్హాజరయ్యారు. పాలకుర్తి, జఫర్‌గఢ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను డీఐఈవో బైరి శ్రీనివాస్, జనగామ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ప్రెస్టన్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఏబీవీ ఏ అండ్ బీ కేంద్రాలు, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు. స్టేషన్ ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మాడల్ జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తనిఖీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ (NAMASTHE TELANGANA CLASSIFIEDS)

PLOT FOR SALE
★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323021

CHANGE OF NAME
I, SYEDA KOUNAIN FATIMA D/o Syed Habeeb Alam Quadri (Father Name), Afshan Ara (Mother Name) etc., Now lately called SYEDA KAUNAIN FATIMA (old Name) D/o Syed Habeeb Alam Quadri, (Father Name) Afshan Ara (Mother Name) Student and R/o H.No. 18-4-12, Urus Chaman Warangal, and solemnly declare.

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఝూటాకోర్ కాంగ్రెస్ సర్కార్

- అధికారం కోసం అడ్డగోలు హామీలు
- మభ్యపెట్టి ఓట్లేయించుకున్న పార్టీ
- ఎల్ఆర్ఎస్ ఫీజు వెంటనే రద్దు చేయాలి
- ఆనాడు కోర్టుకు వెళ్లింది వారే..
- భట్టి విక్రమార్కనే ఎల్ఆర్ఎస్ కట్టొద్దన్నారు
- ధ్వజమెత్తిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా


జనగామలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్న ఝూటాకోర్ కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని ప్రజల్లో చర్చకు పెట్టాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం జనగామ ఆర్టీసీ చౌరస్తాలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ ఎన్నికల కోడ్ కంటే ముందే జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ రూ.4వేలు ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు ఎట్లా అడుగుతారని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడే భాష తీరు, రైతు బంధు అడిగితే చెప్పుతో కొట్టాలన్న మంత్రి ప్రవర్తన చూస్తుంటే కాంగ్రెస్‌లో అసహనం పెరుగుతున్నదని అన్నారు.

ఎల్ఆర్ఎస్ ఫీజును రద్దు చేయాలి..

ఎల్ఆర్ఎస్‌కు ఫీజు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే పల్లా డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాటమార్చిందని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళితే.. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్న భట్టి విక్రమార్క ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దన్నారని గుర్తుచేశారు. ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాటలను పల్లా గుర్తు చేశారు. పేదల సొమ్ము దోచుకుంటున్నారని ఆనాడు గగ్గోలు పెట్టిన సీతక్క సహా భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారని, ఇది ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 25.44 లక్షల మందికి ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలన్నారు.

ధర్నాలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వాంకుడోతు అనిత, పాక రమ, జూకంటి లక్ష్మి, కమలమ్మ, గుర్రం భూలక్ష్మి, పగిడిపాటి సుధ, తాళ్ల సురేశ్‌రెడ్డి, నీల శ్రీజ, స్వరూప, మల్లిగారి చంద్రకళ, బొట్ల శ్రీనివాస్, దయాకర్, నాయకులు ఇర్రి రమణారెడ్డి, గౌస్, రావెల రవి, పసుల ఏబేల్, కందుకూరి ప్రభాకర్, గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, చెంచారపు పల్లవి, బొల్లం శారద, భూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, జూకంటి శ్రీశైలం, ఊడుగుల నర్సింహులు, మల్లిగారి రాజు, గుర్రం నాగరాజు, నీల రాంమనోహర్, రామకృష్ణ, మామిడాల రాజు, పంతులు ప్రభాకర్‌రావు, తిప్పారపు విజయ్, మసియుద్దీన్, గంగా భవాని పాల్గొన్నారు.

మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

పాలకుర్తి : ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాట మార్చిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పస్నూరి నవీన్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేయడం ద్వారా ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపేందుకు సిద్ధమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మూల వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి : ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కౌన్సిల్‌లో సమస్యల ఏకరువు

- పనులు కావడంలేదని గగ్గోలు
- అధికారుల నిర్లక్ష్యంపై సభ్యుల ఆగ్రహం

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

జనగామ, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : ప్రతినెలా తమ సమస్యలను కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తెస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడంలేదంటూ పలువురు సభ్యులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో తొలుత మంత్రి సుమలత, మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ తమ వార్డుల్లో శానిటేషన్ పనులు సరిగా చేయడంలేదని, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, వారిపై అధికారుల ఆజమాయిషీ సరిగా లేదన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ సెకండ్ రిజిస్ట్రేషన్ ఉన్న ప్లాటుకు భవన నిర్మాణ అనుమతి ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ నేపథ్యంలో బకాయిదారుల జాబితాను ప్రకటించి టాక్స్ వసూలు చేయాలన్నారు. పాక రమ మాట్లాడుతూ గుండ్లగడ్డ ప్రాంతంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో మురుగునీరు రావడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ మారబోయిన పాండు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆటోలు, ట్రాక్టర్లకు సంబంధించి డీజిల్ వినియోగంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అనంతరం మొత్తం 21ఎజెండా అంశాలు సహా 6టేబుల్ అంశాలలో ఒకదానిని తిరస్కరించి 26అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పీ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ రాంప్రసాద్, ఏఈ మహీధర్, మేనేజర్ రాములు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, ఆర్ఐ శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' ఆన్‌లైన్‌లో నిర్లక్ష్యం

ఉచిత కరెంటుకు అనర్హులైన లబ్ధిదారులు

ప్రజాపాలన రశీదు చూపుతున్న బాధితుడు

జనగామ, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం బయట పడింది. దీంతో 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌కు అర్హత ఉన్న లబ్ధిదారులు అనర్హతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే..జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డుకు చెందిన బుదారపు నరేందర్ ఉచిత విద్యుత్ కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుంటే స్వీకరించిన సిబ్బంది రశీదు ఇచ్చారు. మార్చి 1 నుంచి అమలు చేస్తున్న జీరో కరెంటు బిల్ తనకు వర్తించకపోవడంతో ఆయన సంబంధిత అధికారులను ఆశ్రయించాడు. అయితే సదరు అధికారి మాత్రం అసలు దరఖాస్తే చేసుకోలేదని దబాయించాడు. దీంతో తన వద్ద ఉన్న రశీదును చూపించగా ఆన్‌లైన్‌లో కనిపించలేదు. దరఖాస్తులు స్వీకరించిన సిబ్బంది వాటిని ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే తాను నష్టపోయానని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు.

మాకు జీతాలు ఇప్పించండి..

జనగామ మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి 2నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. ప్రతినెలా 5న తమకు జీతాలివ్వాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ జమునకు బుధవారం వినతి పత్రం అందజేశారు.

సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని చూపుతున్న కార్మికులు

నేటి నుంచి పాలకుర్తిలో బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

పాలకుర్తి, మార్చి 6 : మండలం కేంద్రంలోని క్షీరగిరి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఈనెల 7నుంచి 11 వరకు కనుల పండువగా జరుగనున్నాయి. ఈ నెల 7న గణపతి పూజ, ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 8న స్వామి వార్ల కల్యాణ మహోత్సవం, 9న రథోత్సవం, ఎడ్ల బండ్లు తిరుగుట, 10న డోలారోహణము, వసంతోత్సవం, పుష్ప యాగం, సదస్యం, పల్లకీసేవ, 11న స్వామివారి సేవ, మహ అన్నపూజ, అగ్నిగుండాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. కాగా, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. భక్తుల కోసం మూడు వేల చదరపు అడుగుల చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

సోమేశ్వరస్వామికి ఛత్రం వితరణ

పాలకుర్తి, మార్చి 6 : మండల కేంద్రంలోని సోమేశ్వరస్వామికి బుధవారం పాలకుర్తికి చెందిన డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు–సుధారాణి దంపతుల కుమారులు రాపోలు సోముకుమార్, రాముకుమార్ ఛత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో భాగం లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల్లో వినియోగించే రూ.30వేల విలువ గల ఛత్రంను సమర్పించినట్లు తెలిపారు.

వెండి కిరీటం బహూకరణ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 6 : డివిజన్ కేంద్రంలోని మర్రిచెట్టు స్వయంభూ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి సుమారు రూ.రెండు లక్షల విలువైన నాగశివ వెండి ప్రతిమ కిరీటాన్ని హనుమకొండకు చెందిన అల్లాడి సంధ్య–మురళీధర్‌రావు దంపతులు బుధవారం బహూకరించారు. ఆలయ అర్చకుడు రామలింగంశర్మ కిరీటాన్ని శివలింగానికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, శివరాత్రి వేడుకల కరపత్రాలను దాతలు శర్మ, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, పులి రమేశ్ ఆవిష్కరించారు. చింతకుంట్ల రజితాజగన్‌రెడ్డి, మహంకాళి రవీందర్, మహంకాళి విజయ్, పులి అయోధ్య, భారతి, ఇల్లందుల ప్రతాప్, బెలిదె వెంకన్న, గన్ను రమేశ్, బొల్లు లక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెరగాలి

దేవరుప్పుల, మార్చి 6 : వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెరగాలని డీఆర్డీవో మొగులప్ప అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల తరలింపులో లక్ష్యాన్ని చేరుకోవాలని కార్యదర్శులు, ఏపీవో, ఉపాధి సిబ్బందికి సూచించారు. ప్రజాపాలన దరఖాస్తుల సవరణకు మండల కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, సరైన ఆధారాలు చూపి సవరించుకోవాలన్నారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో సురేశ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయ పాలకమండలి నియామకం

బచ్చన్నపేట, మార్చి 6 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ పాలక మండలిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సభ్యులుగా గాలి కృష్ణ, జీ హరినాథ్, ఆలేటి సిద్ధిరాములు, ఆరెళ్ల భాస్కర్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, ఈర్ల శివరాములు, వల్లాల సత్యం, జంగిటి కల్యాణి, పోచంపల్లి శ్రీను, నీల మధు, సానిక రాజు, నూకల భూపాల్‌రెడ్డి, బైరగోని కనకయ్య నియమితులయ్యారు. చైర్మన్‌గా కేశిరెడ్డిపల్లికి చెందిన గాలి కృష్ణను ఎన్నుకోనున్నట్లు సమాచారం.

రైతు వేదికల ద్వారా సమస్యలు పరిష్కారం

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

రైతు నేస్తం కార్యక్రమాన్ని తిలకిస్తున్న కలెక్టర్, అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 6 : రైతు వేదికల ద్వారా సాగు సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం చాగల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సింగ్‌ను సీఎం ప్రారంభించగా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో ఆధునిక సాంకేతిక విధానాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించనున్నారని, అలాగే రైతులు తమ సందేహాలు, సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, పశుసంవర్ధకశాఖ ఏడీ నర్సయ్య, విద్యుత్ శాఖ డీఈ హుస్సేన్‌నాయక్, ఏఈ చంద్రమోహన్, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఎంపీటీసీ కనకం స్వరూప, పోగుల సారంగపాణి, పీఆర్ ఈఈ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీ వో సుధీర్ కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథపల్లి, లింగాలఘన్‌పూర్ మండలాల ఏఈవోలు పాల్గొన్నారు.

ప్రజాపాలన నిరంతర ప్రక్రియ

పాలకుర్తి రూరల్ : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, లబ్ధిదారులు అధైర్య పడొద్దని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పాలకుర్తి సోమేశ్వరస్వామి ఆలయంలో జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని, నీటి వసతి కల్పించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీవో ఆవుల రాములు, ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, లక్ష్మణ్‌శర్మ, డీవీఆర్ శర్మ, అనిల్‌శర్మ, రామన్న, శ్రీనివాస్, ఏపీవో మంజుల, రాజగోపాలాచార్యులు, పుష్పలత, సందీప్ పాల్గొన్నారు.


జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్

జనగామ రూరల్, మార్చి 6 : మండలంలోని శామీర్‌పేట గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమాన్ని బుధవారం జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. పనులు పూరయ్యాయా? లేదా? అని పరిశీలించారు. ఈ నెల 7న ఆశ్రమాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, స్థానిక ఎమ్మెల్యే పల్లా, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఏడీ రాజేందర్, జిల్లా సంక్షేమాధికారి జయంతి ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 6 : వచ్చే పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న సూచించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, సవరణలు త్వరగా పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడుదాం

సమావేశంలో మాట్లాడుతున్న నేదునూరి జ్యోతి

జనగామ చౌరస్తా, మార్చి 6 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో లౌకికవాద, ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడుదామని తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం జనగామ పట్టణంలోని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై అరాచకాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రా జారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురా లు సుగుణమ్మ, అరుణ, నిర్మల, సఖి, పద్మ, విజయ, సువర్ణ, వీరమ్మ, మంజుల పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి : ఏసీపీ

నర్మెట, మార్చి 6 : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలని జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్దండ జడ్పీ సెకండరీ పాఠశాలను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఉపాధ్యాయులు, ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

జనగామ చౌరస్తా, మార్చి 6 : మహ శివరాత్రి సందర్భంగా ఈ నెల 8న జనగామ ఆర్టీసీ డిపో నుంచి కొమురవెల్లి, పాలకుర్తి పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు డీఎం వీ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కొమురవెల్లి ప్రత్యేక బస్సులు డిపో ప్రాంగణంలోని రామాలయం నుంచి బయలుదేరుతాయని ఆమె పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

జనగామ చౌరస్తా/ లింగాలఘనపురం, మార్చి 6 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష పడింది. అర్బన్ సీఐ ఎల్ రఘు కథనం ప్రకారం మద్యం సేవించి వాహనం నడుపుతున్న పంతెన్ నవీన్‌ను బుధవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా జడ్జి వెంకటరాంనర్సయ్య ఒకరోజు జైలు శిక్షతోపాటు రూ.వేయి జరిమానా విధించారు. అలాగే లింగాలఘనపురం మండలంలోని నెల్లుట్ల వద్ద పట్టుబడిన హైదరాబాద్ పిర్జాదీగూడకు చెందిన మల్లెల సంతోష్‌కు జనగామ సబ్‌కోర్టు ఒకరోజు జైలుతోపాటు జరిమానా విధించినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత

బీమా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట, మార్చి 6 : మండలంలోని వెల్దండకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కరుణాకర్ ఇటీవల మృతి చెందగా ఆయన భార్య అలివేలుకు రూ.2 లక్షల పార్టీ బీమా చెక్కును జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్తలకు బీమా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నర్ర వెంకటరమణారెడ్డి, వంగ రవి, పంతంగి భానుచందర్ పాల్గొన్నారు.

రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలి

జనగామ రూరల్ : రైతులు లాభసాటి పంటలు వేసి ఆధునిక పద్ధతులు పాటించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గానుగుపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో ప్రభుత్వం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను వేసుకుని లాభసాటి వ్యవసాయం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఉద్యానవనశాఖ అధికారి కేఆర్ లత, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, ఏడీఏ బీనా, ఏఈవో సౌమ్య, పట్టణ పార్టీ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, బొల్లం శారద, బైరగోని యాదగిరి పాల్గొన్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

రాధిక (ఫైల్)

రఘునాథపల్లి, మార్చి 6 : ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఖిలాషాపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యామంకి రాధిక(33) గృహిణిగా జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం రాధిక బచ్చన్నపేటలో ఉన్న తన అన్నయ్య పోచంపల్లి శ్రీనివాస్‌కు ఫోన్ చేసి తన ఇంటి పక్కనున్న ఉమేశ్ చెల్లెలు కలలోకి వచ్చి నీవు కూడా నా దగ్గరికి రమ్మని చెప్పిందని, తనకు భయం వేస్తున్నదని చెప్పి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. మృతురాలి అన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్‌యాదవ్ తెలిపారు. మృతురాలికి భర్త సుధాకర్, కుమారుడు చరణ్, కుమార్తె భూమిక ఉన్నారు.